ప్రజాశక్తి

Vol. 2, no. 36

(Feb. 8, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 36

(Feb. 8, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 8–2–47 శనివారం [సంచిక 36

74 గురు లీగ్ ఎం. ఎల్. ఏ.ల అరెస్టు

లాహోరు, ఫిబ్రవరి 6

పంజాబు అసెంబ్లీలోనున్న మొత్తం ముస్లిం లీగ్ ఎమ్. ఎల్. ఏలు 79 మందిలో పంజాబు ప్రజారక్షణచట్టంక్రింద ఇప్పటికి 74 గురు అరెస్టు చేయబడినట్లు తెలుస్తూంది.

బెజవాడలో 144 సెక్షన్ పొడిగింపు

బెజవాడ, ఫిబ్రవరి 6

కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు సానుభూతిపరులు, బెజవాడలోను, 5 మైళ్ళలోపు మేరలోను ఊరేగింపులు, మీటింగులు జరపరాదంటూ లోగడ విన్న 144 సెక్షన్‌ను బెజవాడ సబ్‌డివిజనల్ మాజిస్ట్రేటు ఫిబ్రవరి నెలాఖరువరకూ పొడిగించారు.

ఈ ఉమ్మడి ఆజ్ఞమేగాక, 10 మంది కమ్యూనిస్టులపైగూడ 144 సెక్షను ఆర్డర్లు జారీచేయబడినాయి.

ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా రెండువేల కార్మికుల ప్రదర్శన

మద్రాసు అసెంబ్లీహాలు ఎదుట

మదరాసు, ఫిబ్రవరి 6

ఆర్డినెన్సుకు అసమ్మతి సూచకంగా నేడు మదరాసు పట్టణంలోని 2000 మంది కార్మికులు పనులువదలివేసి బ్రహ్మాండమైన ఊరేగింపుతో అసెంబ్లీ హాలువద్దకు వెళ్ళారు.

"ఆర్డినెన్సును రద్దుచేయాలి", "కమ్యూనిస్టు నాయకులను వదలాలి" అనే నినాదాలతో దిశలు ప్రతిధ్వనించాయి. ఈ ఊరేగింపు హాలుముందుండగా ఉక్కుటోపీల సైనికులు కాపలా కాశారు. ఏ సంఘటనలు జరగలేదు.

తర్వాత కార్మికుల ఊరేగింపు వాలాజా రోడ్డు, మౌంటురోడ్డుల మీదుగా వెళ్ళింది.

అసెంబ్లీలో లీగుసభ్యుని ఖండన

మద్రాసు, ఫిబ్రవరి 6

ఆర్డినెన్సును తక్షణమే ఉపసంహరించుకొని, ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేసిన ఖైదీలందరిని వదలాలని కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తెచ్చిన తీర్మానంపై చర్చ ఈరోజు తిరిగి కొనసాగింది. ముస్లింలీగు పార్టీ నాయకుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఇలా ఉపన్యసించాడు.

"మాకు కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయాలతో, ఆశయాలతో విభేదం ఉంది. కాని నేటి అశాంతికి ప్రభుత్వంకూడ ఎక్కువ బాధ్యతగలదని భావించడంవల్ల ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. అంతేకాక ఈ ఆర్డినెన్సు కమ్యూనిస్టులతోనే ఆగక ఇతరుల మీద కూడ ప్రయోగింపబడవచ్చును. ఇది ప్రజా స్వతంత్రానికి విరుద్ధమైనది.

"ఈ ఆర్డినెన్సుక్రింద ఎవరినైనా, ఏ మాత్రం హెచ్చరించకనే అరెస్టుచేయవీలున్నది. ఇలాంటి ఆర్డినెన్సు అన్నివిధాలా అక్రమమైనది. ఇంతకుముందు ఇలాంటి చట్టాలను గత ప్రభుత్వము చేసినప్పుడు కాంగ్రెసువాదులు వానిని "పాడుచట్టాలు" అని ఆక్షేపించారు. తీవ్రంగా ఖండించారు.

అశాంతికి కమ్యూనిస్టులు కారకులు కాదు

"దేశంలోని అశాంతికి కమ్యూనిస్టులు కారకులు కాదు. మలబారు, తంజావూరు, ఉత్తరార్కాటు, మధుర మొదలైన తావులలో ముస్లిములు హిందువులచేతిలో నానాబాధలు పడ్డారు. అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా హిందువుల ఆటను అరికట్టలేదు. తంజావూరు జిల్లాలోని ఎన్నో గ్రామాలలో ముస్లిములను బహిష్కరిస్తున్నారు."

ప్రధాని: "బహిష్కరిస్తున్నదెవరు?"

ఇస్మాయిల్: "కాంగ్రెస్‌వాదుల ప్రోత్సాహంతో హిందువులు బహిష్కరిస్తున్నారు. జూనునెలలో దీనిని అధికారులకు తెలియజేశాము. సేలంజిల్లాలో ముస్లిముల ఆస్తిని విధ్వంసం చేశారు. మధురలో రూ. 2½ లక్షల ఆస్తిని నాశనం చేశారు.

అధికారులే అశాంతికి బాధ్యులు

"అధికారులు సరిగా ప్రవర్తించనందువల్లే అశాంతి ఎక్కువయింది. ముస్లిములపై జరిగే అన్యాయాలను అరికట్టలేదు. కాంగ్రెస్‌వాదులు తమకు అధికారం వచ్చిందని ముస్లింలకు పాఠం నేర్పాలనుకున్నారు. అందువల్లనే హిందువులకు ముస్లింలకు చాల పోట్లాటలు వస్తున్నవి" అని ముస్లిములపై ఏవో దౌర్జన్యాలు జరుగుతున్నవని ఇస్మాయిల్‌గారు చెప్పి ఇలా అన్నారు.

ఆర్డినెన్సు స్వతంత్ర విరుద్ధం

"పత్రికా స్వాతంత్ర్యానికిది విరుద్ధమైన ఆర్డినెన్సు. కరాచీ లీగు తీర్మానాన్ని ప్రకటించవద్దని ఒక పత్రికాధిపతికి ప్రభుత్వం ఆదేశించినట్లు నేను విన్నాను.

"దేశంలోని అశాంతికి కమ్యూనిస్టులేకాక కాంగ్రెస్‌వాదులూ బాధ్యులే. ఈ అశాంతిని ఈ నిర్బంధవిధానంలో కాక సామాన్య చట్టాలద్వారా అరికట్టాలి. ఈ ఆర్డినెన్సు పౌరహక్కులన్నింటినీ తుడిచిపారవేస్తున్నది. అసలు సిద్ధాంతరీత్యా ఇది ప్రమాదకరమైనది. దీని పరిణామం అతి ప్రమాదాలకు ఆధారమైనది.

"ప్రభుత్వం విపరీతమైన అధికారాలను పుచ్చుకుంటున్నది. క్రమంగా నియంతృత్వాధికారాలవైపు నడుస్తున్నది. పాతకాలపు నిరంకుశోద్యోగుల ధోరణిని అవలంబించకుండని కోరుతున్నాను. ప్రజాహక్కుల రక్షకులుగా, ఆదర్శప్రాయంగా ప్రభుత్వం పనిచేయాలి.

ఇది చట్టంకావలసినదికాదు

"తీర్మానంలో ఆర్డినెన్సును ఉపసంహరించుకొని, ఖైదీలను విడుదల చేయవలెనని ఉన్నది. అరెస్టయినవారిని వెంటనే కోర్టులో విచారించవలెనని నాస్వంత అభిప్రాయం. కాని ఏమైనా, వారిని విడుదల చేయడంవల్ల ప్రమాదఫలితాలేవీ కలుగవని నేనుభావిస్తున్నాను. ఈ ఆర్డినెన్సుకు శాసనంకావలసిన అర్హతలేదు."

తర్వాత సభ ఫలహారానికివాయిదాపడింది.

విదేశాలలో ఇప్పటికీ భారత సేనలున్నవి

కేంద్ర శాసనసభలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రక్షణ శాఖ కార్యదర్శి భల్లా ఇలా అన్నాడు.

"విదేశాలలో భారతసేనలు ముఖ్యంగా జపాన్, హాంకాంగ్, మలయా, సయాం, బర్మా, పశ్చిమ ఆసియా (ఇరాన్‌లో కూడా) ఉన్నవి. జపానులో మిత్రరాజ్య ఆక్రమణ సేనలో కలిసి ఉన్నవి.

మిగతాచోట్లసంఖ్యచాలతక్కువ"అన్నాడు. కాని ఆ సంఖ్య ఎంతో చెప్పడానికి తాను నిరాకరించాడు.

విదేశాలలో అమెరికాసేన లెన్నిఉన్నవో మిత్రరాజ్యసమితిలో చెప్పారు కదా అని దివాన్ చమన్‌లాల్ అడగ్గా తనకు తెలియదన్నాడు. రహస్యంగా సభ సమావేశమైతే చెబుతానన్నాడు.

దేశమంతటా విదేశాలలో భారతసేన ఉండరాదని ఆందోళనసాగుతున్నది. ఇతర ప్రజా స్వతంత్ర పోరాటాలను అణచడానికి భారత సేనలను సామ్రాజ్యవాద ప్రభుత్వం ఉపయోగించడం భారతదేశానికి లజ్జాకరం. సేనలను వెంటనే వెనక్కు రప్పిస్తామని నెహ్రూ వాగ్దానమిచ్చికూడా, ఇన్నిరోజులైనందుకు ఆలస్యమయిందో ఊహాతీతంగా ఉంది.

గోదావరీ పెరులేకర్ తిరిగి అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 6

మహారాష్ట్ర కిసాన్ సభ సహాయకార్యదర్శి శ్రీమతి గోదావరి పెరులేకర్‌ను మరల అరెస్టుచేసి ఠాణాజిల్లా జెయిలులో డిటైన్ చేశారు.

ఈమెను బొంబాయి ప్రభుత్వం ఠాణా జిల్లాలో ప్రవేశించరాదని కొంతకాలంక్రితం నిషేధం జారీ చేసింది. ఆమె బొంబాయిలో వుండగా ఎక్కడో ఠాణాజిల్లాలో వార్లీ రైతుల పోరాటాన్ని ప్రోత్సహించిందని నేరంమోపి అరెస్టు చేశారు. (జనవరి 11 న) తర్వాత బెయిలు నిచ్చారు. ఇప్పుడు మరల జనవరి 13 న ఠాణాజిల్లా మేజిస్ట్రేటు సంతకం పెట్టిన వారంటు ప్రకారం నేడు ఆమెను అరెస్టు చేశారు.

ఈమె తన గ్రామములోనూ, చుట్టుప్రక్కల గ్రామాలలోనూ వార్లీరైతులను షావుకార్లు, భూస్వాములమీదకు ఉసిగొల్పి కాంతికి భంగకరంగా వుటూంది గనుక 15 రోజులపాటు డిటైన్‌చేయబడాలని మాజిస్ట్రేటుఆజ్ఞ.

వెనుకటికేసు విచారణకై ఆమె కోర్టులో ప్రవేశించగానే ఆమెను అరెస్టుచేశారు.

రాజ్యాంగసభలో రాజులకు స్థానంలేదు

ప్రజలే ప్రతినిధులందరిని ఎన్నుకోవాలి

సంస్థాన ప్రజామహాసభ ఉపసంఘ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

సంస్థాన ప్రజామహాసభ నియమించిన ఉపసంఘం సమావేశమై, సంస్థానాధిపతులకు, రాజ్యాంగసభకు ప్రజా ప్రతినిధులను నియమించే హక్కులేదని తీర్మానించారు.

ఈ ఉపసంఘం నిన్న, ఈ రోజూ డాక్టర్ పట్టాభి అధ్యక్షత క్రింద సమావేశమయింది. వీరొక ప్రకటనను తయారు చేశారు. ఆ ప్రకటనలో క్రింది అంశాలున్నవి.

"సంస్థానాలలో నివసించే ప్రజలకు మాత్రమే, సంస్థానాలకుప్రాతినిధ్యంవహించే హక్కున్నది. ఈ విషయమై బ్రిటిష్ ప్రకటనలో స్పష్టంగా ఉన్నదని మేము అభిప్రాయపడుతున్నాము.

"సంస్థాన ప్రతినిధులు ఎప్పుడో అఖరున రాజ్యాంగసభలో పాల్గొనాలన్న అంశాన్ని మేము ఆక్షేపిస్తున్నాము. తొలినుంచే వారు సభలో పాల్గొనే హక్కుండాలి. ముందుగనే యూనియన్‌లో సంస్థానాలు చేరేవిషయంలో తేలాలన్న సంస్థానాధిపతుల కోర్కెను మేము ఖండిస్తున్నాము. ఏ షరతులపై ఇండియన్ యూనియన్‌లో సంస్థానాలు చేరాలో రాజ్యాంగ సభే నిర్ణయించాలి. సంస్థానాలు, రాష్ట్రాలు ఆ సభలోని భాగాలు మాత్రమే."

డాక్టరు పట్టాభి పత్రికా విలేఖరులకు ఇలా తెలియజేశారు:

"రాజ్యాంగసభలో పాల్గొనవలసిన సంస్థాన ప్రతినిధులు 93 గురూ ఎలా ఎన్నుకోబడాలి అనే విషయం మేము ఆలోచిస్తున్నాము. ఈ 93 గురు ప్రతినిధులను కూడ సంస్థాన ప్రజలే ఎన్నుకోవాలని మా అభిప్రాయము. రాష్ట్రాలలోవలె ఎన్నికలాగే,రాజ్యాంగసభలో సంస్థానాధిపతులు పాల్గొనడానికి వీలులేదు రాజుగారికి స్వయంగా అస్తిత్వమేలేదు. ప్రజలకు అతనుధర్మకర్తమాత్రమే. అతనికితెలుపుకున్నవి సంబంధించిన విషయాలన్నీ ప్రజలే నిర్ణయించాలి."

నరేంద్రమండలితో మీరు రాయబారాలు నడుపుతారా అని అడగ్గా పట్టాభిగారిలా అన్నారు.

"మాకు నరేంద్రమండలితో పనిలేదు. వారికి ఇష్టముంటే మాతోసంప్రతించవచ్చు. రాజ్యాంగసభలో సంస్థానాధిపతులకు స్థానం లేదని మా విశ్వాసం. సంస్థాన ప్రజలు, తమ ప్రతినిధులను ఎలా ఎన్నుకోవాలి? శాసనసభలనుంచా, లేక ప్రజల వోట్లతో ఎన్నుకోవాలా అనేదింకా చర్చిస్తున్నాము.

"సంస్థానాధిపతులను తొలగించి వేస్తామని భావించరాదు. సంస్థాన ప్రజామహాసభ సంస్థానాధిపతులక్రింద బాధ్యతాయుత ప్రభుత్వము తమ ఆశయమని ప్రకటించింది. సంస్థానాధిపతుల భవిష్యత్తు వారిఇష్టంమీదనే ఆధారపడివుంది. వారు నిరంకుశ ప్రభువులుగా ఉండాలంటే వారికి ఉండడానికి వీలులేదు. చట్టబద్ధులైన ప్రభువులుగా అయితే వారుండవచ్చును.

"కాని ఆ ప్రభువులు నేటి పరిస్థితులకు అనుగుణ్యమైన ప్రజాతంత్ర ప్రభుత్వాలకు అధిపతులుగా మాత్రమే ఉండాలి. యీ భావాన్ని వారు గ్రహిస్తే భయపడవలసిన అవసరం ఉండదు."

వైస్రాయి-కాంగ్రెస్ మంతనాలు

లీగు తీర్మానంపై చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

రాజ్యాంగ నిర్మాణసభలో లీగు పాల్గొనకూడదని నిర్ణయించినందువల్ల ఏర్పడిన పరిస్థితిని గూర్చి, కాంగ్రెస్ నాయకులు వైస్రాయితో సంప్రతిస్తున్నారని ఢిల్లీవార్తలు తెలుపుకున్నవి. (మిగతా 4 వ పేజీలో)

రహస్యసర్క్యులర్ ఏదీలేదు

రైతు పోరాటాలగూర్చి మా అభిప్రాయాలు బహిరంగంగా తెలుపుతున్నాము

ఆంధ్రపత్రికవార్త నిరాధారమని కామ్రేడ్ జోషి

బొంబాయి, ఫిబ్రవరి 6

సమ్మెలను రెచ్చగొట్టి, పంటలను స్వాధీనం చేసుకొమ్మని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ జోషీ, కమ్యూనిస్టు సభ్యుల కొక రహస్య సర్క్యులర్‌ను పంపాడని 'ఆంధ్ర పత్రిక' ఒక వార్తను ప్రకటించింది. ఈ సర్క్యులర్ తాత్కాలిక ప్రభుత్వానికి దొరికిందనీ, అందుపై ఇలాంటివానిని అరికట్టవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం ఆజ్ఞాపించిందని కూడ ఆ పత్రిక వ్రాసింది.

తనకు కేంద్ర ప్రభుత్వంనుండి ఆర్డినెన్సును చేయమని ఏ ఆజ్ఞ రాలేదని, ఈ ఆర్డినెన్సును ప్రకటించే విషయమై తాను కాంగ్రెస్ వర్కింగు కమిటీతో గాని, తాత్కాలిక ప్రభుత్వ సభ్యులతో గాని, సంప్రతించలేదని ప్రధాని ప్రకాశంగారు పార్టీ మీటింగులోనే స్పష్టపరచారు.

పై ఆంధ్ర పత్రిక వార్తనుగూర్చి కామ్రేడ్ జోషి ఖండిస్తూ ఇలా ప్రకటించారు:

"నిష్పాక్షికుడైన ఏవ్యక్తికైనా పైకథ అబద్ధమని చూడగానే బోధపడుతుంది. రహస్య సర్క్యులర్ ఒకటుందనేది వట్టి అభూత కల్పన. అబద్ధపు కల్పిత పత్రాల మీద ఆధారపడి మా పార్టీని నిందించడానికి ఇది మొదటిసారి కాదు.

"పంటలనుస్వాధీన పరుచుకోవాలనినేమ పార్టీసభ్యులకు రహస్యసర్క్యులరును ఇవ్వలేదు. ఇది కేవలం మదరాసులోని రాక్షసపు ఆర్డినెన్సు రాజ్యాన్ని సమర్థించడంకోసం అల్లిన కథమాత్రమే.

"భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో కమ్యూనిస్టుల, కిసాన్ సభ వర్కర్ల నాయకత్వం క్రింద రైతు పోరాటాలు సాగుతున్నవి. భూస్వాములు రైతులను బలాత్కారంగా పొలాలనుండి తరిమేస్తూ, పంటలను పూర్తిగా స్వాధీనం చేసుకుంటూంటే, రైతు సంఘాలు నిరోధిస్తున్నవి. ఇది బహిరంగ విషయం. భూస్వాముల దురంతాలకు లొంగిపోకండని కమ్యూనిస్టుపార్టీ రైతులకు సలహానిచ్చింది. ఈ సలహాను మేము రహస్య సర్క్యులర్లద్వారా ఇవ్వలేదు. బహిరంగంగా మా వ్యాసాలలోను, ప్రకటనలలోను ఈ అంశాన్ని ఉద్ఘాటిస్తున్నాము."

ఆదివాసులపై పోలీసు కాల్పులు

బెంగాల్ రైతుల పోరాటం

(మా విలేఖరి)

మైమన్‌సింగ్, ఫిబ్రవరి 2

మైమన్‌సింగ్ జిల్లాలోని హాజం ప్రాంతములో పోలీసుల కాల్పుల వలన 5 గురు రైతులు చనిపోయారు. వారిలో ముగ్గురు స్త్రీలే.

హాజం రైతుల ఆందోళనను ధ్వంసం చేయడానికై ఏ తుపాకులతో సైనిక దళాలను విమానాలలో రవాణా చేస్తున్నారు. ఈస్టరన్ రైఫిల్ దళాలుకూడా సర్వ ఆయుధములతో, సమస్త పరివారంతో హాజంవేపు తరలించబడుతున్నాయి.

హాజం జాతివారు ఆదివాసులు. వారు జమీందారులకు శిస్తును పన్ను వస్తురూపంలో ఇస్తూ వచ్చారు. పన్ను ధన రూపములో తీసుకోవాలనీ ... వారు కోరుతూ ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనను అణచివేయడానికై ఎ. వి. ఎమ్. సుధీర మజుమ్‌దార్, ఎ. ఎస్. పి. గోపాలదత్తగార్లు బయలుదేరారు.

జనవరి 31 న నాయుడు పోలీసుదళాలు ఉద్యమనాయకులను అరెస్టు చేయడానికి వెళ్ళారు.

బహోరాపటి అనే ఊర్లో ఈ వెళ్ళిన పోలీసులు స్త్రీలపై అత్యాచారాలు ప్రారంభించారు. స్త్రీలు ప్రతిఘటించారు. వెంటనే తుపాకులు కాల్చారు. చాలమందికి గాయాలు తగిలినాయి. 5 గురు చనిపోయారు. వారిలో ముగ్గురు స్త్రీలు. (మిగతా 4 వ పేజీలో)

భావిభారత విప్లవానికి పెనుఘాతం ప్రజావిద్రోహులకు కల్పవృక్షం

ప్రకాశంగారి ఆర్డినెన్సుపై ప్రముఖుల అసమ్మతి

గుంటూరు, ఫిబ్రవరి 3

గుంటూరు జిల్లా రైతు సంఘాధ్యక్షులు ... వెంకయ్యగారు (బి.ఏ.) యిలా ప్రకటించినారు:

గావింపబడిన కమ్యూనిస్టు, కిసాన్, ట్రేడ్ యూనియన్ నాయకులను వెంటనే ఎట్టి షరతులు లేకుండా విడుదల చేయాలని కోరుచున్నాను.

"ప్రజానాయకుడైన ప్రకాశంగారు, కార్మిక కర్షకాభ్యుదయానికి పాటుపడే కమ్యూనిస్టు పార్టీపై యీ ఆర్డినెన్సును ప్రయోగించడం శోచనీయం.

తిరువూరు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి

జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు

యువజన కాంగ్రెసు నాయకుని ప్రకటన

ముస్లింలీగు నాయకుని ఖండన

గ్రామ కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

ఆంధ్ర ప్రజా నాట్యమండలి

రాష్ట్రచేనేతసంఘ అధ్యక్షుని ప్రకటన

ఆదిఆంధ్ర సంఘాధ్యక్షుడు

విద్యార్థి కాంగ్రెసు నాయకుని ప్రకటన

జనవాక్యాన్ని ఎదిరించడం ఏటికి ఎదురీదడం సుమా!

ప్రధానిపద్దకు అక్షయంగా తంతివార్తలు

బెజవాడ, ఫిబ్రవరి 7

ఆర్డినెన్సును రద్దుచేయవలసిందనీ, అరెస్టయిన ప్రజాసేవకులను విడుదల చేయవలసిందనీ కోరుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన మరికొన్ని టెలిగ్రాములు:

గ్రామ మహిళాసంఘం
„ కమ్యూనిస్టుపార్టీ
వటవాయి గ్రామ రైతుసంఘం

కృష్ణాజిల్లా

గుంటూరుజిల్లా

జీవితావసర వస్తువులులేక అత్యంత క్లిష్టస్థితి

సరఫరా విషయమై కనుతుడుపు ప్రయత్నాలు

పామర్రు, ఫిబ్రవరి 5

ఇచ్చట ప్రజలు నెలరోజులనుండి కొబ్బరినూనె దొరకక అవస్థ పడుతున్నారు. పామర్రులో సుమారు చిల్లర దుకాణములున్నా కొబ్బరినూనె ఎచ్చటాలేదు. వీశె 7,8 రూపా...

ఇన్ స్పెక్టరు, ఇంకా ఇద్దరు పోలీసులు మేళ్ళవాగు దగ్గర పట్టుకున్నారు. పట్టుకొని వెంటనే కాటెంపూడి స్టేషనుకు ఆ బండిలో ఉన్న మనుష్యులతోసహా వెంటనే తీసుకొని వచ్చినారు. వచ్చిన తదుపరి ఆ 28 నూనె...

కొబ్బరినూనె దొంగవ్యాపారం

బెజవాడకు కొబ్బరినూనె దిగుమతి

బెజవాడ, ఫిబ్రవరి 7

బెజవాడ మార్కెట్టుకు శనగలు వచ్చాయి

నెల్లూరు నూనెవర్తకుల అరెస్టు

నాలు దొంగవ్యాపారి లైసెన్సురద్దు

చేనేతసంఘం ఆందోళన ఫలితం

నాలు దొంగవ్యాపారి పట్టుబడ్డాడు

వేటపాలెంలో కమ్యూనిస్టుల అరెస్టు

వేటపాలెం, ఫిబ్రవరి 6

నిన్న సాయంత్రం వేటపాలెం పట్టణకమ్యూనిస్టు కమిటీ యాజమాన్యాన రాష్ట్ర ప్రభుత్వ ఆర్డినెన్సునునిరశిస్తూ బహిరంగసభయేర్పాటు చేయబడింది. కామ్రేడ్ బండ్ల గిరటయ్య (పట్టణ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు) సభలో ఉపన్యసించటోగానే వేటపాలెం పోలీసు సబ్ యిన్ స్పెక్టరు సభను జరపడానికి వల్లగాదని అత్యంతంపరచి ప్రజాశాంతికి భంగముకలుగుతుంది. కాబట్టి మిమ్ములను అరెస్టు చేస్తున్నానని, సభను జరపనీయకుండానే, కామ్రేడ్ బండ్ల గిరటయ్య, పూచా వెంకటేశ్వర్లు, జాగాబత్తుని చెంచయ్యగార్లను పోలీసు సబ్...

పంచాయతీబోర్డులో హరిజనులకు అన్యాయం

స్థానాలుతగ్గించడానికి ప్రయత్నం

ఇన్ స్పెక్టరుపై ఆరోపణలు నిజంకావు

ఉపాధ్యాయుల అసంతృప్తి

ధనికులపాలిటవరప్రసాదం బీదలపై బ్రహ్మాస్త్రం!

ధరల కంట్రోలు విధానంలోని అవకతవకలు

గుడివాడ, ఫిబ్రవరి 1

గుడివాడకో-ఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షులు, టి. కె. విశ్వనాథంగారు (బి. ఏ. బి. ఎల్.) ఈ క్రిందిప్రకటన జేస్తున్నారు.

ప్రతికంట్రోలు ధనికులకు వరప్రసాదంగాను బీదలపై బ్రహ్మాస్త్రంగాను పరిణమిస్తోంది. కంట్రోలు వస్తువులతో వ్యాపారం చేసే కోపరేటివు స్టోర్సు కట్టివేయవలసి వచ్చుచున్నది.

రాష్ట్ర మహిళా మహాసభ ప్రయత్నాలు

డా. అచ్చమాంబగారి హెచ్చరిక

బెజవాడ, ఫిబ్రవరి 7

విరాళాలు

అఖిలభారత రైల్వే ఫెడరేషన్ విచ్ఛిన్నానికి ప్రయత్నాలు

కాంగ్రెసు సోషలిస్టుల వినాశకర పంథా

(మా విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

అఖిలభారత రైల్వే ఫెడరేషన్ యొక్క జనరల్ కౌన్సిలు నిన్నమధ్యాహ్నం సమావేశం అయింది. కమ్యూనిస్టు ప్రతినిధులు సభకు అధ్యక్షుడుగా ఖేద్గికర్ పేరును సూచించారు. రాయిస్టులు ఖాన్‌ను ప్రతిపాదించారు. కాంగ్రెసువాదులు బలపరచారు. ఖాన్ ఫెడరేషన్‌కు అధ్యక్షుడయ్యాడు.

ఆరోజున చర్చనీయాంశం రైల్వేబోర్డుకు ఫెడరేషన్ ప్రతినిధులకు జరగవలసివున్న అర్ధసంవత్సర సమావేశంలో రైల్వేబోర్డు ముందుపెట్టవలసిన మెమోరాండం ఒక్కటే. ఖాన్ అనుచరులు ఈ ప్రధాన సమస్యను చర్చకు తేదలచుకోలేదు. జనరల్ కౌన్సిల్‌లో చర్చించకుండానే గురుస్వామి మెమోరాండం తయారుచేసి యిచ్చివేసాడు. రైల్వేకార్మికుల కోరికలనుగురించి వారికివిచారం లేనేలేదు. ఫెడరేషన్ ధ్వంసం చేయడంఎలాగ అనేదొక్కటేవారిఆలోచన. ఎస్. ఐ. రైల్వేయూనియనును బహిష్కరించినందుకై ఫెడరేషనునుండి తొలగించాలని వారిమొదటి పట్టు. నార్తువెస్టరన్ రైల్వే కార్మికుల నాయకుడు మీర్జా ఇబ్రహీమ్‌పై క్రమశిక్షణకు చర్యతీసుకోవాలని వారితాపత్రయం. ఖాన్, రామావతార్ మొదలగువారివలె రైల్వేయూనియనును అధికారులకుహంగుచేసేలాగ కాకుండా విప్లవకర పంథాలో నడపడం మీర్జా ఇబ్రహీం చేసిన అపరాధం. ఒకమూల మద్రాసులో ప్రభుత్వోద్యోగులూ, రైల్వేఅధికారులు యస్. ఐ. రైల్వేయూనియనుపైవిరుచుకు పడుతున్నారు. యూనియను నాయకుల చాలామంది డిస్మిస్ చేయబడ్డారు. చాలామందిపై వారంట్లు తిరుగుతున్నాయి. ఆసమయంలో వీరు యస్. ఐ. రైల్వే యూనియనుపై క్రమశిక్షణ చర్య తీసుకొని విధ్వంసంచేయాలని ఎత్తులుఎత్తారు. అదేవిధంగా నార్తువెస్టరన్ రైల్వేయూనియన్‌ను ఫెడరేషన్‌లో చేర్చుకోవాలని బ్రహ్మాండమైన ఆందోళన ఒకవేపున జరుగుతుంటే రెండోవేపున ఇబ్రహీమ్‌ను (వారి నాయకుడిని) తొలగించడానికే ప్రయత్నాలు.

ఈ క్రమశిక్షణకు చర్య తీసుకోవాలనే ప్రతిపాదన తెచ్చినది, అరుణా అసఫాలీ కుడిభుజంవంటి మెహర్చంద్ పయాసీ.

ఫెడరేషన్‌లో చీలికదెచ్చే ఈ ప్రయత్నాన్ని పరమించమనీ, రైల్వేకార్మికుల శక్తి కేంద్రీకరించి చర్చ సాగించమనీ ఎందరో చాలమంది పట్టుపట్టారు. జనరల్ కౌన్సిలు నియమించిన సంఘసంఘమే ఎస్. ఐ. రైల్వేసమ్మెను బలపరచడంచేత, వేరు ఆ యూనియనుపై చర్య తీసుకొంటానడం అన్యాయం అన్నారు. రైల్వేకార్మికుల హక్కులకోరకై వివరీతమైన త్యాగాలు చేసిన ఎస్. ఐ. రైల్వేకార్మికులను అభినందించాలన్నారు. కాని సమ్మెరోజులలో సమ్మెకారులను బలపరచిన గురుస్వామి దర్బారులో ఒక్కమాటకూడా మాట్లాడలేదు.

ఖాన్ అధ్యంతరాంన్నింటినీ దూరింట్ తీసేసి క్రమశిక్షణ చర్యనుగురించి చర్చ ప్రారంభించాడు. ఆ సమయంలో వందలకొంది రైల్వే కార్మికులు మీర్జా ఇస్మాయిలును బలపరుస్తూ హాలు వెలుపల జెండాలతో ప్రదర్శనం చేస్తున్నారు. ఆ ప్రదర్శనానికి భయపడి ఖాను క్రమశిక్షణచర్య తీర్మానాన్ని వోటుకు పెట్టకుండానే నెగ్గిందని ప్రకటనచేసేసి మీటింగును వాయిదావేశాడు. ఆయన అనుచరులు కొందరు బయటకు తిరుగొచ్చి ఆ వార్తను ప్రకటించారు. దానితో ఆగ్రహోదగ్రులైన కార్మికులకు, ఖాను, ఆయన అనుచరులకు సంఘర్షణ జరిగింది. ఆ తరుణంలో మీర్జా ఇబ్రహీం, డి. ఎస్. వైద్య మొదలగు నాయకులు అడ్డుపడి కార్మికులను శాంతపరచారు.

ఆ నాయకులు కార్మికులను శాంతపరచి గాంధీ మైదానంలో కార్మికుల సభ జరిపారు. మీర్జా ఇబ్రహీం సభకు అధ్యక్షతవహించారు. చాలమంది కార్మిక నాయకులు ఉపన్యసించారు. ఖాన మొదలగువారు ఫెడరేషనును విధ్వంసం చేయడానికై చేస్తూన్న ప్రయత్నాలను ఖండిస్తూ సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

సభ అనంతరం నేను గురుస్వామిని కలుసుకొని క్రమశిక్షణ చర్యా తీర్మానాన్ని గురించి అడిగాను. ఆయన సరాసరి సమాధానం చెప్పడానికి నిరాకరించాడు.

7 గురు రైల్వే కార్మిక నాయకుల అరెస్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

నేడు జనరల్ కౌన్సిల్ సమావేశం పూర్తి అయిన వెనుక నిన్నటి కల్లోలం పేరున సుప్రసిద్ధ కార్మికనాయకులు ఏడుగురు అరెస్టు చేయబడ్డారు. మీర్జా ఇబ్రహీం, డి. ఎస్. వైద్య, ఎఫ్. ఇ. ఖుర్బాన్ (ఫెడరేషన్ ఉపాధ్యక్షులు), నార్తువెస్టురైల్వే యూనియను ప్రతినిధులు మరినలుగురూ అరెస్టు చేయబడ్డారు.

రైల్వేబోర్డుతో చర్చలు

రైల్వేబోర్డుకు, ఫెడరేషనుకు ప్రతి ఆరు నెలలకు ఒకమారు జరిగే సమావేశం నేడు జరిగింది. గురుస్వామి ఫెడరేషన్ తరపున కార్మికుల కోరికలను బోర్డు పత్యులముందు పెట్టారు. జీతాల కమిషన్ సిఫార్సులు, అడ్జుడికేటరు తీర్పు, రైల్వే ఎంక్వయిరీకమిటీ రిపోర్టుకొరకు రైల్వే కార్మికులు ఎదురు చూస్తున్నారనీ, వాటిని రైల్వేబోర్డు వెంటనే ప్రకటించాలనీ చెప్పాడు. అవి తనచేతిలో లేదనీ, ప్రభుత్వంతో చెప్తాననీ చీఫ్‌కమీషనరు దాటవేసాడు.

తర్వాత అనేక విషయాలమీద చర్చలు జరిగినాయి.

రాజ్యాంగసభ

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యాంగసభలో పాల్గొనకుండా తాత్కాలిక ప్రభుత్వంలో ఏ పార్టీ వుండకూడదని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నదా? అని కాంగ్రెస్‌నాయకులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాక తిన్నా సహకార దృష్టితో తాత్కాలిక ప్రభుత్వంలోలీగ్ ప్రవేశిస్తున్నదని చెప్పినట్లు, రాజ్యాంగసభలో కూడ ప్రవేశిస్తున్నట్లు వైస్రాయి కాంగ్రెస్‌నాయకులకు పూర్వం తెలిపాడట. ఆ సంగతేమయిందని ఇప్పుడు కాంగ్రెస్ వైస్రాయిని అడుగుతున్నది.

ఈ సమస్యలను కరాచీ లీగు తీర్మానం ప్రకటింపబడిన రోజునుండీ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఇప్పుడు కేంద్రశాసనసభలో ప్రభుత్వ సరిహద్దు విధానంపై లీగు నిరసన తీర్మానం తేవడంతో ఈ సమస్య ప్రాధాన్యతకు వచ్చింది.

మొన్న సరిహద్దు విధానంపై తెచ్చిన లీగు నిరసన తీర్మానం వోటుకు పెట్టినప్పుడు, తాత్కాలిక ప్రభుత్వంలోని లీగు సభ్యులు లియాకతాలీఖాన్, ఘజ్నీఫర్ గారులేరు. కాని స్టేటు కౌన్సిల్‌సభ్యులైన సర్దార్ నిష్తార్, గజన్‌ఫరాలీఖాన్ ఉన్నారు. వీరు కేవలం ఏదైనా చెప్పడానికే సభలో ఉండాలికాని, వోటింగు సమయంలోసభలో పాల్గొనడం చట్టవిరుద్ధమని కాంగ్రెస్‌సభ్యులు మరొక సమస్యను తెచ్చారు. ఈ విషయముపై అధ్యక్షుడు రూలింగు ఇవ్వనున్నాడని తెలుస్తున్నది.

ఏ రాష్ట్రమైనా తన రాజ్యాంగం నిర్మించుకోవచ్చు

గాంధీజీ ప్రకటన

శ్రీనగర్ (నౌఖలి) ఫిబ్రవరి 6

గాంధీజీ ఇలా అన్నారు:

"ఒక్కరాష్ట్రమైనసరే తన రాజ్యాంగాన్ని తాను నిర్మించుకోవచ్చును. బ్రిటిష ప్రభుత్వం ఆ ఒక్కరాష్ట్ర నిర్ణయాన్నికూడ విరోధించ వీలులేదు"

ప్రార్థన సభకు వచ్చిన ముస్లింలు ఇలా ప్రశ్నించారు. "హైదరాబాదు, గ్వాలియరు తమ రాజ్యాంగాన్ని తామే నిర్మించుకోవాలని, స్వతంత్రం వచ్చిందన్నందుకు దుఃఖపుగా బ్రిటన్ తన సేనలను ఉపసంహరించుకోవాలనీ మీరన్నారు. రాష్ట్రాలలో ఎన్నికలపద్ధతి ఎలాఉండాలి? మతసియోజకవర్గాలు తీసివేయ్యాలా?"

ఇందుకు గాంధీజీ ఇలా ప్రత్యుత్తరమిచ్చారు:

"ఒక్క రాష్ట్రమైనా తన రాజ్యాంగం నిర్మించుకోవచ్చు, గాని కేవలం ఒక్కవోటు మెజారిటీతో కాక, అధ్యధిక సంఖ్యాకుల ఆమోదం దానికుండాలి. దానికి బాధ విస్తపడినవారెవ్వరూ నిరోధించలేరు. 1919లో ఇదే నేను బోధించాను, కాని నేడు మరింత అభివృద్ధిచెందాను. బ్రిటిష్ ప్రభుత్వ ప్రకారమే, ఏ రాష్ట్ర నిర్ణయాన్ని గాని బ్రిటన్ విరోధించ వీలులేదని నేను వ్యాఖ్యానిస్తున్నాను"

'ఒకరు ధిక్కరించినా అందరికీ నష్టమే'

మిత్రరాజ్య నిర్ణయాలనుగురించి లాగియాల్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యనుగురించి మిత్రరాజ్యసమితి చేసిన నిర్ణయాన్ని స్మట్సు ఇటీవల ధిక్కరించాడు. ఈ ధిక్కారణ విషయంలో మిత్రరాజ్యసంస్థ ఏమీచేయలేదు అన్నట్లు కొంతమంది మిత్రరాజ్యసమితి అధికారులన్నారని వదంతులు వ్యాపించాయి.

కాని, మిత్రరాజ్యసమితికిచెందిన మానవ హక్కుల ఉపసంఘ ప్రథమ సమావేశంలో సమితి సహాయ కార్యదర్శి హెన్రీలాగియల్ అన్నమాటలు ఈవదంతులనుఖండిస్తున్నాయి.

తన ఉపన్యాసంలో దక్షిణాఫ్రికాపై నిర్ణయాన్ని పేర్కొంటూ లాగియర్ ఇలా అన్నాడు.

"దక్షిణాఫ్రికా సమస్యను న్యాయస్థానానికి విడిచిపెట్టకుండా, సమితి మహాసభలోనే పరిష్కరించాలి" అని నిర్ణయించడంలో మిత్రరాజ్యసమితి మిత్రరాజ్యప్రణాళికకు సంకుచిత నిర్వచనాలను త్రోసిపుచ్చి, విశాలదృష్టితోకూడిన నిర్వచనాన్ని స్వీకరించింది.

"అంతరంగిక వ్యవహారాల్లో స్వాతంత్ర్యము పేరిట మిత్రరాజ్య ప్రణాళికను, మానవ హక్కులను భంగపరచడం సాగకూడదు అనే భావం ఆచర్చల్లో బలపడింది.

"అంతేకాదు. మిత్రరాజ్య ప్రణాళికను ఏ ఒక్కదేశం ధిక్కరించినా, సమితిలోని తక్కిన దేశాలన్నిటికీ ప్రమాదం. సమితి అధికారాన్ని నిలబెట్టడానికి కావలసిన కట్టుదిట్టాలన్నీ చేయవలసి ఉంటుంది."

అమెరికా అధ్యక్షుని ధోరణి

మిత్రరాజ్యసమితి కార్యకలాపాలను గురించి నిన్న అమెరికా శాసనసభకు ట్రూమన్ ఒక నివేదిక పంపాడు. దక్షిణాఫ్రికా భారతీయసమస్య మిత్రరాజ్యసమితి నిర్ణయించేసి ఉండకూడదనీ, స్మట్సు కోరినట్లు దానిని అంతర్జాతీయ న్యాయస్థానం ఎదుట పెట్టవలసిందనీ అందులో ట్రూమన్ వ్రాశాడు. స్మట్సు ధిక్కారణను ఈ విధంగా బలపరిచాడు.

మైమన్‌సింగ్

(మొదటి పేజీ తరువాయి)

హాజాం రైతుల ఈ ఆందోళనకు రైతుల విప్లవమనీ, కమ్యూనిస్టు తిరుగుబాటు అనీ పేర్లుపెట్టి పెద్దప్రచారం చేస్తున్నారు. కలకత్తానుంచి విమానాలలో 16 గురు సైనికులను మరతుపాకులతోసహా తీసుకువచ్చారు. ఇంకా అదనపు దళాలను తెస్తున్నారు.

ఈస్టరన్ రైఫిల్సుసైన్యం

ఈ హాజంఆందోళనను అణచివేయడానికి బెంగాల్ ప్రభుత్వం బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేస్తూంది. మైమన్‌సింగ్‌నుండి, సాయుధ శకటాలు, జీప్‌కార్లలో ఈస్టరన్ రైఫిల్సు సైనిక దళాలు తీసుకు రాబడుతున్నాయి. రెండు విమానాలుకూడా సిద్ధంచేశారు. ఈ సంహారకాండ కంతకూ బ్రిగేడియర్ కేన్ నాయకత్వం వహిస్తున్నాడు

ఫ్రాన్సును లోబర్చుకోడానికి బ్రిటన్ పన్నాగం

జాగ్రత్తపడాలని ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ

పారిస్, ఫిబ్రవరి 6

బ్రిటన్ ఫ్రాన్సులమధ్య స్నేహపు ఒడంబడికకోసం అంటూ బ్లుం తన తాత్కాలిక ప్రభుత్వరోజుల్లో బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపాడు. ఇందుమించుఒడంబడిక కుదుర్చుకున్నాడుకూడా. ఫ్రాన్సు పునర్నిర్మాణానికి అత్యవసరమైన రూర్‌బొగ్గు సప్లయిని గ్యారంటీ చేయలేముఅని అటీ. బెవిన్లు, ఈసంప్రదింపు సందర్భంలో ఖచ్చితంగా చెప్పారు.

ఈఒడంబడికను గురించి ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ పొలిటికల్ బ్యూరో (పి. బి.) ఈవేళ ఇలాతీర్మానించింది.

"బ్రిటన్ ఫ్రాన్సులకు స్నేహం ఒడంబడిక కుదరడం కమ్యూనిస్టుపార్టీ పొలిటికల్ బ్యూరోకు సమ్మతమే. కాని, అదిజరిగే ముందు కొన్ని సమస్యలను గురించి ముఖ్యంగాజర్మనీనిగురించి ఫ్రాన్సు బ్రిటనులకు అంగీకారం కుదరవలసి ఉంది.

"ఈ సమస్యలను పరిష్కరించుకోకుండా ఎక్కువ రూర్ బొగ్గు సప్లయిని గురించి గ్యారంటీలు లేకుండా, రూర్ పరిశ్రమ కేంద్రాలపై ఖచ్చితమైన మిత్రఅఖ్య సంయుక్త అజమాయిషీ లేకుండా, ఫ్రాన్సు సరిహద్దు భద్రతను గురించి హామీలులేకుండా ఇలాంటి ఒడంబడికపై సంతకం చేయడమంటే, మన చేతులకు మనం సంకెళ్ళు వేసుకోవడం అవుతుంది. ముఖ్యంగా జర్మనీని గురించి ఇకముందు జరుగబోయే సంప్రదింపుల్లో మన స్థానం చాల బలహీన మవుతుంది." అని ఈ తీర్మానం తెలిపింది. ఈ పరిస్థితుల్లో ఒడంబడికపై సంతకాలు జరుగకూడదంది.

ఫ్రాన్సును తమ చెప్పు చేతల్లో ఉంచుకోడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు రూర్ బొగ్గును ఒక సాధనంగా ఉపయోగిస్తున్నారని మాస్కో పత్రికలు ఇటీవల వ్యాఖ్యానించాయి.

యూరప్ దేశాలకు అమెరికా ఎర

వాషింగ్టన్, ఫిబ్రవరి 6

కొత్త అమెరికా విదేశాంగ కార్యదర్శి జనరల్ మార్షల్. యుద్ధబాధిత దేశాలకు సహాయాన్ని తన కార్యక్రమంలో మొదటి అంశంగా వేసుకున్నాడని విదేశాంగ వ్యవహారకమిటీ అధ్యక్షుడు వాండెన్‌బర్ ప్రకటించాడు.

యూరప్‌దేశాల సహాయంకోసం 25 కోట్ల డాలర్లు ప్రత్యేకించదలచాడట. దీనిని సభలో అధికసంఖ్యాకులుగాఉన్న రిపబ్లికన్ పార్టీవారు కూడా బలపరుస్తారని రిపబ్లికన్ పార్టీ ముఖ్యుడు వాండెన్‌బర్ అన్నాడు.

అందులో ఆశ్చర్యంలేదు. ఎందుకవల్లనంటే—అమెరికావారిచ్చే డబ్బును, అమెరికా వారి ప్రత్యక్ష అజమాయిషీ క్రింద ఖర్చు పెట్టడానికి ఒప్పుకొనే దేశాలకే ఈ ధన సహాయం అందగలదట. లేకపోతే అమెరికా వారి ఈ దాతృత్వాన్ని ఆదేశాలు దుర్వినియోగం చేస్తాయట.

ఆర్థిక సహాయం అనేపేరిట నూతన ప్రజాస్వామిక దేశాల్లో సామ్రాజ్యవాదులు ఎలాజోక్యం కలిగించుకో జూస్తున్నారో రోజు రోజుకీ స్పష్టమవుతూంది.

పంజాబ్ జైళ్ళలో నిరాహారవ్రతం

లాహోర్, ఫిబ్రవరి 6

జైలు అధికారుల ప్రవర్తనకు నిరసన తెలుపుతూ, సోనేపేట, జలంధర్, విమ్లా జైళ్ళలోవున్న లీగ్ ఖైదీలు 100 మందికి పైగా నిరసనవ్రతం చేస్తున్నారు.

ఈనాడు పంజాబు జైళ్ళలో సత్యాగ్రహానికై శిక్షించబడిన ముస్లింలీగర్ల సంఖ్య 13 వేలకుపైగావుంది.

సవరణ

తమిళభాషలో నడుపబడుతున్న కమ్యూనిస్టు వారపత్రిక "జనశక్తి"నుండి రు 1000 మద్రాసు ప్రభుత్వం ధరావతుకోరినట్లు నిన్న ప్రకటించాం. కోరిన ధరావతు రు. 1000 కాదు. రెండు వేలరూపాయలు.

నోటీసు

నందిగామ కాపురస్తులు 1. అబ్దుల్‌నబీ, వారికుమారు అబ్దుల్ రహీం, 3 మహమ్మదు ఖాశిం. 4. అబ్దుల్‌హాది 5. మహమ్మదు యిబ్రహింగార్లు వారితాలూకు M. D. K. నెంబరు 934 గల లారీని తేది27-9-46న దిటో గ్రామకాపురస్తుడు బైజ్యనాథు దూర్వాల్ గారికి విక్రయ చేసి రు. 6000-0-0 లు అడ్వాన్సు తీసుకొని యున్నారు. కాని ఆ దరిమిలాను సదరు లారీకి సంబంధించిన C and G పర్మిట్లు యెగ్రిమెంటు షరతుల ప్రకారం సకాలములో తెప్పించలేక పోయినందున విక్రయ యెగ్రిమెంటును రద్దుపరచుకొని తాము పుచ్చుకున్న అడ్వాన్సును దూర్వాల్‌గారికి వాపసుచేసి యున్నారు. M. D. K. నెంబరు 934 లారీసన్నీ తనపేర పుట్టబడిన C & G పర్మిట్లనున్నూ దూర్వాల్‌గారు అబ్దుల్ నబీ వగైరాలకు యిచ్చియున్నారు. 12-1-47 తేదీన జరిగిన యేర్పాట్లనుబట్టి C & G పర్మిట్లు దూర్వాల్‌గారిపేరునుండి తమపేర్లకు ట్రాన్సుఫరు చేయించుకునే బాధ్యత అబ్దుల్ నబీ వగైరాలపైన వున్నది. లారీ రిజిస్ట్రేషన్ తనపేరనున్న కారణంచేత ట్రాన్సుఫరు అయేలోపుగా యేదైనా కేసులలో యిన్వాల్వు అయేయెడల సదరు నష్టపరిహారము క్రింద్ను దూర్వాల్ గారి వద్ద రూ. 500-0-0 లు డిపాజిటుగా వుంచి వున్నారు. ఇది అంతయూ సదరు వ్యక్తులమధ్య అప్పట్లో వున్న స్నేహభావములనుబట్టి యేర్పాటు చేసుకోబడ్డది. ఆ దరిమిలాను అబ్దుల్ నబీ వగైరాలు [illegible] ప్రవేశించి దూర్వాల్‌గారి సరుకును సదరులారీలో బెజవాడకు కిరాయికి [illegible] సరుకును లారీలో వేసుకుని దూర్వాల్‌గారి బెజవాడ అఫీసుకు డెలివరీ [illegible] సదరు సరుకును హరించి రూ 4,200 లు నష్టము కలుగజేసి వున్నారు అందు[illegible]పై సదరు వ్యక్తులపైన క్రిమినల్ సివిల్ చర్యలు నడుచుచున్నది. యీ సందర్భములలో లారీయొక్క C and G పర్మిట్లు దూర్వాల్‌గారి పేరున అమలులోవున్న కారణంచేత వారిని నష్టపరచుటకుగాను అబ్దుల్ నబీ వగైరాలు సదరు లారీ రన్నింగు విషయంలో నేరములు చేయుచున్నారని దూర్వాల్‌గారికి యిన్‌ఫర్‌మేషన్ వుండి యున్నది. కొబట్టి సదరు C and G పర్మిట్లను తనపేర వుంచుకొనుటకు యిష్టములేదనిన్నీ వెంటనే సదరు C and G పర్మిట్లను తమపేర ట్రాన్సుఫరు చేయించుకోవలసినదనిన్నీ 25-1-47 తేదీన టెలిగ్రాం నోటీసు యిచ్చియున్నప్పటికీ వారు యింతవరకు ఆ ప్రయత్నం చేయుటలేదు. కొబట్టి సదరు M. D. K. నెంబరు934 లారితో బైజ్యనాథ్ దూర్వాల్‌గారికి యే విధమైన సంబంధములేదనిన్నీ సదరు లారీ నడుపు సందర్భములో కలిగే నేరములకుగాని, నష్టములకుగాని దూర్వాల్‌గారికి యేవిధమైన సంబంధములేదనిన్నీ యిందుమూలముగా తెలియజేయుచున్నది. సదరు లారీ అబ్దుల్ నబీ వగైరాలపేరిట ట్రాన్సుఫరు అయ్యేవరకు లారీని నడుపుకొనకుండుటకు వుత్తరువులు దయచేయించగలందులకు పోలీసు వగైరా అధికారులను కూడా యిందుమూలముగా కోరడమైనది.

బెజవాడ,
4—2—47

(సం.) శిష్టు వరప్రసాదశాస్త్రి,
Pleader for Baijanoth Durwal

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada. Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE